కృపలానీ - జయప్రకాశ్ - లోహియా

# సమాజవాద నాయకత్రయం

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

ఎమెస్కో

## ఇందులో...


| | | |
|---|---|---|
| 1. | ఆచార్య జె.బి. కృపలానీ | 11-124 |
| 2. | జాతినేత జయప్రకాశ్ | 125-238 |
| 3. | డా॥ రామ్‌మనోహర్ లోహియా | 239-296 |

# ఆచార్య జె.బి. కృపలానీ

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | జననం – బాల్యం – విద్యాభ్యాసం | 13 |
| 2. | ఉద్యోగపర్వం | 24 |
| 3. | గాంధీజీతో తొలి పరిచయం | 33 |
| 4. | జాతీయ కాంగ్రెస్‌తో అనుబంధం | 45 |
| 5. | ఆశ్రమంలో స్వాతంత్ర్య బీజాలు | 50 |
| 6. | నెహ్రూతో విభేదం | 54 |
| 7. | మరలా ఆచార్యునిగా... | 58 |
| 8. | నిర్బంధాల పర్వం | 62 |
| 9. | కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా... | 69 |
| 10. | వైవాహిక జీవితం | 74 |
| 11. | సిద్ధాంత నిబద్ధత – మొక్కవోని ఆత్మ గౌరవం | 81 |
| 12. | క్విట్ ఇండియాలో... | 84 |
| 13. | కాంగ్రెస్ అధ్యక్ష పదవి | 91 |
| 14. | అధికారం ప్రసాదించిన రుగ్మతలు | 96 |
| 15. | ఎన్నికల కురుక్షేత్రంలో... | 101 |
| 16. | పార్లమెంటు సభ్యునిగా... | 106 |
| 17. | అత్యవసర పరిస్థితి | 115 |
| 18. | నిర్యాణం | 121 |

# జననం - బాల్యం - విద్యాభ్యాసం

ఆచార్య జె.బి. కృపలానీ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్రశ్రేణిలో నడిచిన మేటి స్వాతంత్ర్య సమరయోధుడు. తొలుత సాయుధ విప్లవంపై మొగ్గు చూపినా, గాంధీజీ పరిచయంతో తన జీవిత గమనాన్ని అహింసవైపు మళ్ళించుకున్న చైతన్యశీలి. జీవిత పర్యంతం నిజమైన గాంధీవాదిగా, గాంధీజీ ఆలోచనా విధానానికి – మార్గానికీ ప్రచారకునిగా, సంరక్షకునిగా నిలిచిన నిష్ఠాగరిష్ఠుడు. స్వయంగా గాంధీజీ చేత "ఆచార్య కృపలానీ నా ఆలోచనలు – ఆచరణకి నిజమైన ప్రతినిధి" అనిపించుకున్న ధన్యజీవి. స్వాతంత్ర్యానంతరం రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటూ కూడా తాను అధికారానికి, పదవులకు దూరంగా ఉంటూ ఆర్థిక ప్రజాస్వామ్యం, పరిపాలనా సంస్కరణలు, మానవహక్కులు, వ్యవసాయం, గ్రామీణ కుటీర పరిశ్రమలు, పటిష్ఠమైన న్యాయవ్యవస్థ కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్న ఆదర్శ రాజకీయ నాయకుడు ఆచార్య కృపలానీ. ఎన్నో ఉద్యమాలకు ఆయన రూపకర్త, లోతైన ఆలోచనాపరుడు, చేయి తిరిగిన మేటి రచయిత, పత్రికా సంపాదకుడు, శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని గావించే వక్త. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం కొండల్ని ఢీ కొనటానికైనా వెనుకాడని ధీశాలి. పార్లమెంటేరియన్‌గా ఉంటూ కూడా ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉన్న ఆదర్శ రాజకీయవేత్త. స్వాతంత్ర్యం లభించిన తొలినాళ్ళలో ప్రజాస్వామ్యానికి పెట్టని కోటగా ప్రతిపక్షానికి దృఢమైన మూలస్తంభంగా నిలిచినవాడు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, సాహసానికి ప్రతిరూపం ఆచార్య జె.బి. కృపలానీ.

ఆచార్య జె.బి.కృపలానీ పూర్తిపేరు జీవత్‌రామ్ భగవాన్‌దాస్ కృపలానీ. ఆయన అవిభక్త భారతావనిలో సింధ్ ప్రాంతంలో జన్మించారు. సింధునది పుట్టిన చోటు నుంచి తొలుత పర్వతంపైన, పిమ్మట అది ప్రవహించిన ప్రాంతమంతా సింధ్‌గా వ్యవహరించబడింది. స్వాతంత్ర్యానికి పూర్వం సింధు ప్రాంతం బెంగాల్ కంటే పెద్దదిగా ఉండేది, కానీ జనాభా మాత్రం దానిలో మూడవ వంతు మాత్రమే. ఆ సింధ్‌లోని హైదరాబాద్‌లో జీవత్‌రామ్ జన్మించారు. అప్పటి భారతదేశంలో రెండు హైదరాబాద్‌లు ఉండేవి. ఒకటి దక్షిణాపథంలో నిజాం ఏలుబడిలో ఉన్న హైదరాబాద్ (ప్రస్తుత తెలంగాణా రాజధాని) కాగా రెండవది సింధ్‌లోని హైదరాబాద్. ఈ సింధ్

# జాతినేత జయప్రకాశ్

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | జననం – బాల్యం | 127 |
| 2. | విద్యాభ్యాసం | 130 |
| 3. | వివాహం – దేశమాత పిలుపు | 137 |
| 4. | అమెరికాలో విద్యాభ్యాసం | 140 |
| 5. | కాంగ్రెసు కార్యకర్త | 151 |
| 6. | సోషలిస్టు ఉద్యమానికి అంకురార్పణ | 158 |
| 7. | హజారీబాగ్ నుండి పరారీ | 164 |
| 8. | మరల నిర్బంధం | 173 |
| 9. | స్వాతంత్ర్య సాధన | 178 |
| 10. | సోషలిస్టు పార్టీ నిర్మాణం – నిష్క్రమణం | 182 |
| 11. | సర్వోదయం | 191 |
| 12. | బీహార్ ఉద్యమం | 198 |
| 13. | సంపూర్ణ విప్లవం | 202 |
| 14. | జైలు జీవితం | 218 |
| 15. | 1977 ఎన్నికలు – ప్రజాస్వామ్య విజయం | 227 |
| 16. | చివరి రోజులు | 230 |

# జననం-బాల్యం

గంగా సరయూనదుల పవిత్ర సంగమ స్థలంలో ఏర్పడిన లంకలలో ఒకటి- సితాబ్దియారా. ఇచటినుండే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి బీహార్‌లో ప్రవేశిస్తుంది గంగానది. వరదలలో ఒక్కొక్క పర్యాయం ఈ గ్రామములోని వ్యవసాయ క్షేత్రాలు మునిగి పోతుంటాయి. ఒక్కొక్క పర్యాయము వరదలలో మట్టి, జంతువులు, కలప కొట్టుకు వచ్చి ఈ లంకలో ఆగిపోతుంటాయి. ఈ విధంగా ఈ లంకలోని ప్రజలు ప్రతిరోజూ ప్రకృతి యొక్క వివిధ రీతులను వీక్షిస్తూ జీవనయాత్ర సాగిస్తుంటారు. ఈ లంకలోని జనసంఖ్య 25 వేలనుండి 30 వేల వరకు వుంటుంది. ఈ గ్రామ జనసంఖ్యలో కాయస్థ కులానికి చెందిన వారు ఎక్కువ. ఈ లంక రాజా సితాబ్‌రాయ్ నిర్మించింది కాబట్టి దీనికి సితాబ్దియారా అని పేరు వచ్చింది.

ఒకటిన్నర శతాబ్దాల క్రితం. ఈ సితాబ్ లంకలోని కాయస్థ పరివారంలో ఒక ప్రముఖుడు జన్మించాడు. ఆయనపేరు బాబూ దేవకీనందన్‌లాల్, ఆంగ్లేయుల ప్రభుత్వం దేశంలో వ్రేళ్ళూనుతున్న సమయమది. భవిష్యత్తును ముందే గ్రహించిన దేవకీనందన్‌లాల్ ఆంగ్లేయ విద్యాభ్యాసం పూర్తిచేసారు. తత్ఫలితంగా ఆయన పోలీస్ ఇనస్పెక్టర్‌గా నియమించబడ్డాడు. ఆయన స్ఫురద్రూపి. కొరడా చేతబట్టి గుర్రపు స్వారీచేస్తూ ఆయన బయలుదేరితే ప్రజలు భయంతో గజగజలాడిపోయే వారు. ఆయన గొప్ప స్వాభిమాని. తనపై ఎవ్వరి పెత్తనాన్ని సహించేవారు కాదు. ఒకరోజు తనపై ఆంగ్లేయ అధికారి తనను తూలనాడిన కారణంగా, పరిణామాలను కూడా లెక్క చెయ్యకుండా ఆ అధికారిని హంటర్‌తో చావబాదిన అభిమానధనుడు. ఆయనకు చాలా కాలంగా సంతానం కలుగలేదు. వంశోద్ధారకుడు లేడనే చింత ఆయనను ఎంతగానో క్రుంగదీసింది. ఆయన సతీసమేతంగా 'ఆరా' జిల్లాలోనే 'హరసు బ్రహ్మ'ను సంతానం కోసం ఆరాధించసాగారు. తర్వాత కొంత కాలానికి వారికి ఒక మగపిల్లవాడు జన్మించాడు. ఆ బాలుడ్ని హరసు బ్రహ్మవరప్రసాదంగా భావించి ఆ బాలునకు "హరసూ దయాల్" అని నామకరణం చేసారు.

# డా॥ రామ్‌మనోహర్ లోహియా

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బాల్యం-విద్యాభ్యాసం | 241 |
| 2. | స్వాతంత్ర్య సమరయోధుడు | 248 |
| 3. | సోషలిస్టు నాయకుడు | 258 |
| 4. | ప్రజానాయకుడు | 267 |
| 5. | రచయిత | 278 |
| 6. | సిద్ధాంత కర్త | 282 |
| 7. | పార్లమెంటేరియన్ | 287 |

# బాల్యం-విద్యాభ్యాసం

సామాజిక అసమానతలను రూపుమాపటానికి, సాంఘిక దురన్యాయాలను ఎదిరించటానికి తన జీవితాన్ని అంకితం చేసిన అవిశ్రాంత పోరాట యోధుడు, అణువణువులో సామ్యవాదం నిండిన స్వతంత్రతా సేనాని, బానిస భారతదేశంలో బ్రిటీషు వారి ఏలుబడిలో కంటే స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెసు పాలనలో ప్రజా సమస్యల మీద పోరాటం జరిపి లెక్కలేనన్నిసార్లు నిర్బంధానికి గురయిన నిరంతర నిర్విరామ సమరశీలి డా॥ రామ్‌మనోహర్ లోహియా.

డా॥ రామ్‌మనోహర్ లోహియా మార్చి 23, 1910వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఫైజాబాద్ జిల్లా అగ్బర్‌పురాలో జన్మించారు. ఈయన తండ్రి హీరాలాల్, తాత లాలా మన్‌సుఖరామ్. ఈయన మీర్జాపూర్‌లో ప్రముఖ లోహ (ఇనుప) వ్యాపారి. లోహియా పూర్వీకులు లోహపు వ్యాపారం చేసిన కారణంగానే వీరి వంశం లోహియాగా ప్రసిద్ధి చెందింది. లాలా మన్‌సుఖ్‌రామ్ వద్ద తన భూమిని తాకట్టు పెట్టి ఋణం తీసుకున్న ఒక బ్రాహ్మణుడు అనేక ఆర్థిక యిబ్బందులకు లోనై అప్పు తీర్చలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్నందు వల్లనే లోహియా వంశంలోని మూడు తరాలవారు ఆకస్మికంగా మరణించారని అందరూ భావించారు. హీరాలాల్ అన్నదమ్ములు ముగ్గురూ అకాల మరణానికి గురయ్యారు. వారి పెద్దన్నగారైన గణేష్‌నారాయణ భార్య తన చిన్న మరిది హీరాలాల్‌ను బ్రాహ్మణ శాపం నుండి విముక్తి లభిస్తుందన్న నమ్మకంతో దత్తత తీసుకుంది. ఇదే విధమైన నమ్మకంతో, భయంతో హీరాలాల్ భార్య చంద్రి తన కుమారుడు రామ్ మనోహర్ లోహియాను చిరుతప్రాయంలోనే తమ పని మనిషికి ఒక పైసాకు అమ్మివేసింది.

వీరి తాత, చినతాత కాంగ్రెస్ అభిమానులు, లోహియా తండ్రి హీరాలాల్ కాంగ్రెస్ కార్యకర్త. సత్యాగ్రహ ఆందోళనలో పాల్గొని జైలుకు కూడా వెళ్ళారు. రామ్ మనోహర్ లోహియా అక్బర్‌పురాలోని తన యింటిలోనే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను మొదటిసారిగా చూశారు. లోహియా అక్బర్‌పురాలోనే తన పాఠశాల విద్యనభ్యసించారు. 1925వ సంవత్సరంలో మెట్రిక్ పరీక్షలోనూ 1929వ సంవత్సరంలో బి.ఎ. (ఆనర్స్)